# ఏపీ ట్రాన్స్‌కో సెంట్రల్ స్టోర్‌ను తరలించరాదని వినతి

గుంతకల్లు,ఆగస్టు31(ఆన్‌లైన్): గుంతకల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన ఏపీ ట్రాన్స్‌కో సెంట్రల్ స్టోర్‌ను జిల్లా కేంద్రానికి తరలించరాదంటూ ఏపీసీపీడీసీఎల్ సెంట్రల్ స్టోర్ హమాలీ, ఫ్యాబ్లికేషన్ లేబర్స్ యూనియన్ నాయకులు ట్రాన్స్‌కో ఎస్ఇ రమణమూర్తికి విన్నవించారు. ఈ మేరకు మంగళవారం అనంతపురంలోని ఎస్ఇ కార్యాలయంలో ఆయనను కలసి వినతి పత్రం సమర్పించారు. ట్రాన్స్‌కో స్టోర్‌పై ఆధారపడి దాదాపు 150 కుటుంబాలు జీవిస్తున్నాయని వారు పేర్కొన్నారు. గత 35 సంవత్సరాలుగా ఏపీ ట్రాన్స్‌కో సెంట్రల్ స్టోర్‌ను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో కూడా పలుమార్లు సెంట్రల్ స్టోర్‌ను అనంతపురం జిల్లా కేంద్రానికి తరలించే ప్రయత్నాలు అధికారులు చేయగా అప్పటి ఎమ్మెల్యే, ఎంపీల దృష్టికి తీసుకెళ్లి విర మింప చేసినట్లు చెప్పారు. అయితే తిరిగి ప్రస్తుతం స్టోర్‌ను తరలించాలంటూ ఉత్తర్వు లు విడుదల చేయడం ఎంతవరకు సమం జసమని ప్రశ్నించా రు. ఈ నేపథ్యంలో సెం ట్రల్ స్టోర్‌ను అనంతపు రంకు తరలించ కుండా నిలిపి కార్మిక కుటుంబా లను ఆదుకోవాలని వారు ఆ వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సెంట్రల్ స్టోర్ హమాలీ, ఫ్యాబ్లికేషన్ లేబర్స్ యూనియన్ అధ్యక్షుడు డి.శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి డి.క్రిష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు హుస్సేన్, కోశాధికారి వన్నూరప్ప, సభ్యులు ఓబుళపతి, మస్తాన్, రామక్రిష్ణ, హుస్సేన్‌పీరా, హమాలీలు, నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ
Interview

## త్వరలోనే రూ.200కే కొళాయి కనెక్షన్లు



**రామలింగప్ప**
మున్సిపల్ చైర్మన్, గుంతకల్లు

**ఆన్‌లైన్:** రూ.200లకే కొళాయి కనె క్షన్ పథకం ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు.

**చైర్మన్** : పదిరోజుల్లోగా రూ.200లకే కొళాయి కనెక్షన్ పథకం ప్రారంభిస్తాం. ప్రతి ఇంటికి కాకుండా ఆయా ప్రాంతాల్లో ఉండే ప్రతి 5 ఇళ్లకు కలిపి ఒక కనెక్షన్ చొప్పున అందించి అధిక మందికి కొళాయి కనెక్షన్‌లు అందేలా చర్యలు చేపడతున్నాం.

**ఆన్‌లైన్:** తాగునీటి వృథాను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు చేపడతున్నారు.

**చైర్మన్** : దురదృష్టవశాత్తూ గత నెలలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం. నీటిని పట్టుకున్న తర్వాత కొళాయిని బంద్ చేయనివారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం. అలాంటి వారి కొళా యి కనెక్షన్‌లు కట్ చేయడానికి కూ డా వెనుకాడబోము.

**ఆన్‌లైన్:** పట్టణంలో వాహనాల పార్కింగ్ స్థలాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**చైర్మన్** : ఇప్పటికే పట్టణంలో 5 చోట్ల వాహనాల పార్కింగ్ స్థలాలను ఎంపిక చేశాం. వీలైనంత తొందరలో పనులు ప్రారంభించి పట్టణ ప్రజల ఇబ్బందులను తొలగిస్తాము.

**(ఆన్‌లైన్, గుంతకల్లు)**

# జనావాసాల మధ్య మురికిగుంట



పెరిగిపోయిన కంపచెట్లు, కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురికినీరు

గుత్తిరూరల్,ఆగస్టు31(ఆన్‌లైన్): మండలంలోని చెట్నేపల్లి మేజర్ గ్రామ పంచాయితీల పరిధిలోని గుత్తి ఆర్‌యస్‌లోని తొమ్మిదవ వార్డు కాలనీలో ఆ పరిశుభ్రత అధికమవుతోంది. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా వున్న ఖాళీ స్థలం జనవాసాల మధ్య మురికినీరు కుంటగా తలపిస్తోంది. దీంతో కాలనీ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వర్ష కాలంలో వర్షపు నీరు ఇండ్లలోకి చేరుతోందన్నారు. అధికారులుగానీ, ప్రజాప్రతినిధులుగానీ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మురికికుంట కారణంగా దుర్వాసన వెదజల్లుతుండగా, దోమలు, ఈగలు వ్యాప్తి చెందాయని దీంతో తాము రోగాల బారిన పడుతున్న ఎవ్వరూ పట్టించుకోవడంలేదని కాలనీకి చెందిన సలాహుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఏకంగా ఇంట్లోకి పాములు, తేళ్ల మధ్య కాలం వెళ్లదీస్తున్నామని ఆయన వాపోయారు. చెత్తా, చెదారం పేరుకుపోయి, పందులు స్వైర్థ విహారం చేస్తున్నాయన్నారు. గత రెండు రోజుల క్రితం మూడు పందులు మృతి చెంది దుర్వాసన మధ్య కాలం వెళ్లదీశామన్నారు. పంచాయతీ అధికారులు వాటిని తొలగించారు కానీ, మురికినీటిని మళ్లించలేదన్నారు. పాఠశాల సమీపంలో ఉండటంతో విద్యార్థులు రోగాల బా రినపడే అవకాశం ఉందని కావున అధి కారులు స్పందించి మురికి నీటిని నిల్వ లేకుండా మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో కోడిగుడ్లు

విడపనకల్లు,ఆగస్టు31(ఆన్‌లైన్): మండల పరిధిలోని మాళాపురం, వేల్పుమడుగు, విడపనకల్లు, కరకముక్కల గ్రామాల్లో కోడిగ్రుడ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్య పిల్లలకు పౌష్టిక ఆహారం విషయమై కోడిగ్రుడ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం కోడిగ్రుడ్లు పంపిణీ ఉంటుందన్నారు.

## లక్ష్మీరసింహస్వామిని దర్శించుకున్న కర్ణాటక మంత్రుల సతీమణులు

ఉరవకొండరూరల్,ఆగస్టు31(ఆన్‌లైన్):
మండల పరిధిలోని పెన్నహోబిళం శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కర్నాటక రాష్ట్రానికి చెందిన మంత్రుల గాలిజనార్ధనరెడ్డి, శ్రీరాములు సతీమణులు లక్ష్మీఅరుణ, భాగ్యలక్ష్మీలు మంగళవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి సన్నిధిలో గడిపారు. ఆలయ ప్రధాన అర్చకులు ద్వారాకనాథ్‌స్వామి వారికి పట్టువస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆనంద్, ఆలయ కమిటీ సభ్యులు హనుమంతు, ఆంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన విద్యార్థి
## తల్లిదండ్రులకు అప్పగింత

గుత్తి,ఆగస్టు31(ఆన్‌లైన్): పట్టణంలోని ఓ ప్రయివేట్ పాఠశాల నుంచి అదృశ్యమైన విద్యార్థి చంద్రశేఖర్‌ను మంగళవారం పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. స్థానిక పద్మవాణి ప్రయివేట్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి గత నెల 27న పాఠశాల నుంచి అదృశ్యమయ్యాడు. అతని తల్లిదండ్రులు ఈశ్వరయ్య, నాగరత్నమ్మల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. విద్యార్థి గుత్తి నుంచి రైళ్లో బయల్దేరి కర్ణాటక రాష్ట్రం యశ్వంత్‌పూర్‌కు వెళ్లాడు. అక్కడ ప్లాట్‌ఫారంపై తి రుగుతండ గా ఆర్పీఎఫ్ పోలీసులు పట్టుకు ని సాథీ అనే స్వచ్ఛంధ సంస్థకు అప్పగించారు. సంస్థ నిర్వాహకులు విద్యార్థి చిరునామాను విచారించి గుత్తి సీఐ చిన్నగౌస్‌కు సమాచారం అందించారు. దీంతో ఆయన సోమ వా రం నాగరాజు అనే కానిస్టేబుల్‌ను పంపి విద్యార్థిని ఇక్కడకు రప్పిం చా రు. అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు.

## సంక్షిప్తం

### 3న ఉలిగమ్మ విగ్రహ ప్రతిష్ఠ

ఉరవకొండరూరల్,ఆగస్టు31(ఆన్‌లైన్): మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉలిగమ్మ దేవి ఆలయంలో ఈనెల 3వ తేదీన విగ్రహ ప్రతిష్ఠ చేయ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

### వైఎస్ వర్ధంతిని జయప్రదం చేయండి

గుత్తి,ఆగస్టు31(ఆన్‌లైన్): దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.వర్ధంతిని జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ కన్వీనర్ వలిసాబ్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2వ తేదీన వై.ఎస్.కు ఘనంగా నివాళులర్పించడంతో పాటు ఎపీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉచిత దంతవైద్యశిబిరం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

**ఉరవకొండరూరల్** : వైయస్ ఆర్ వర్ధంతి వేడుకలు వాడవాడలా నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఎసి ఎర్రిస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఎంపీపీ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నత కోసం పాటుపడిన మహనేత అని ఆయన కొనియాడారు. వైయస్‌ఆర్ ఆకస్మిక మరణాన్ని జీర్ణించుకోలేక చనిపోయిన వారిని పార్టీ తరుపున పరామర్శించి సహాయం అందించాలని ఎఐసీసీ వర్గాలు ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈనెల 2న ఉరవకొండలో వైయస్‌ఆర్ విగ్ర హం వద్ద వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుం దని ఈ కా ర్యక్రమానికి ఎమ్మెల్సీ విప్ వై. శివరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వై. విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, వైయస్ ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. వైయస్ ఆర్ వర్ధంతి రోజున వికలాంగులకు బట్టల పంపిణీ చేయనున్నట్లు టౌన్ బ్యాంకు అధ్యక్షులు, డిసీసీ ఉపాధ్యక్షులు చం దా వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

### ఓం శాంతి ఆధ్వర్యంలో రక్షాబంధన్

పెద్దవడుగూరు,ఆగస్టు31(ఆన్‌లైన్): మండల కేంద్రమైన పెద్దవడుగూరు మంగళవారం ఓం శాంతి ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఓం శాంతి సభ్యురాళ్లు పుష్పఅక్క, లక్ష్మీ, మాట్లాడుతూ సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓం శాంతి సభ్యులు కేశవ్‌రెడ్డి, నారప్పరెడ్డి, సుబ్బారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## సినిమా గైడ్

### గుంతకల్లు..

| | |
|---|---|
| వాసవి | : డాన్‌శీను |
| గీతా | :మోసగాళ్లకు మోసగాడు |
| ఎస్ఎల్‌వి | : ఏంపిల్లో ఏంపిల్లడో |
| చైతన్య | : మర్యాద రామన్న |

### ఉరవకొండ..

| | |
|---|---|
| వెంకటేశ్వర | : డాన్‌శీను |
| బాలాజీ | : మా అన్నయ్య బంగారం |
| మల్లేశ్వర | : యముడు |

### గుత్తిలో ...

| | |
|---|---|
| అమృత్ | :బ్రహ్మలోకం టు యమ లోకం వయా భూ లోకం |
| రాయల్ | : డాన్‌శీను |
| కెపిఎస్ | : మా అన్నయ్య బంగారం |

## హలో ఆన్‌లైన్

**ప్రశ్న:** ఆర్.కొట్టాల వద్ద వంక బ్రిడ్జిని రోడ్డుపై ఎత్తుగా వేయాలి. అలాంటిది కిందికివేసి నీళ్లు వెళ్లకుండా చేశారు.– సర్వోత్తం, ఆర్.కొట్టాల

**జవాబు:** నీళ్లు వెళ్లేందుకు బ్రిడ్జి కింద రెండు అడుగుల మేర రంధ్రం వదిలాం. వంకలు వచ్చినా ఇబ్బంది ఉండదు – ఆర్‌అండ్ బి, ఎ ఈ

**ప్రశ్న:** వేల్పుమడుగు కలుషితనీటితో ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలువుతున్నారు. ఈ నీటిని అరికట్టాలి – పెద్దన్న, వేల్పుమడుగు

**జవాబు:** పైపుల లీకేజీలు అరికడుతున్నాము. వర్షం వల్ల ఫిల్టర్ బెడ్‌లు కలుషితమయ్యాయి. త్వర లోనే



జీబీసీ కాలువలో నుంచి నీటిని చౌర్యం చేస్తున్న దృశ్యం

మంచినీటిని ఇస్తాము. – ఆర్‌డబ్ల్యుయస్, ఎఈ

**ప్రశ్న:** పాల్తూరు, గాజుల మల్లాపురం గ్రామాల్లో పారిశుద్ధ్యం అద్వాన్నంగా ఉంది. పారిశుద్ధ నిర్మూలన చేయాలి. – చంద్రశేఖర్, మాళ్లాపురం

**జవాబు:** పారిశుద్ధ పనులు చేయిస్తున్నాము. వర్షాలు వల్ల వీధులు ఇబ్బందులు బురుద గుంటలుగా మారాయి. – గ్రామ సర్పంచ్, గోవిందురాజులు

**ప్రశ్న:** డొనేకల్లు గ్రామంలో వీధిలైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. మాకు బల్బులు వేసే వారు లేరు. మల్లేష్, డొనేకల్లు

**జవాబు:** పంచాయితీ నిధులతో ప్రతి నెలలోనూ బల్బులు వేయిస్తున్నాము. ఇంకా ఎక్కడైనా వేయకపోతే అక్కడ వేస్తాము. – సర్పంచ్, భీమలింగ

ప్రశ్న: జీబీసీ కాలువ నీటిని కొంత మంది అక్రమంగా వాడుకుం టున్నా రు. వీటిని అరికట్టాలి. – ఆయకట్టు రైతులు

జవాబు: కాలువపై గస్తీ నిర్వహిస్తాము. ఎవరైనా అక్రమంగా నీటిని వాడితే వారిపై కేసులు పెడుతాము. – ఎఈ, రెహమాన్

**ఆన్‌లైన్, విడపనకల్లు**